ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది 11.09.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ లలో పర్యటిస్తారు.
2. నేపాల్ లో జరిగిన ఘర్షణల్లో మరణించిన వారి సంఖ్య 30కి పెరిగిందని, వెయ్యి మందికి పైగా గాయపడ్డారని ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.
3. భారత్, అమెరికాల మధ్య ద్వైపాక్షిక, వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి కేంద్రం అమెరికాతో చర్చలు జరుపుతుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ చెప్పారు.
4. ఒడిశాలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

------------------------

**DAY PM-VARANASI VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసిలో ఈ రోజు మారిషస్ ప్రధానమంత్రి నవీన్‌చంద్ర రామ్‌గులాంతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. వారణాసి విమానాశ్రయంలో ప్రధానమంత్రి మోదీకి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వాగతం పలికారు. నిన్న వారణాసికి చేరుకున్న ప్రధానమంత్రి రామ్‌గులాంకి యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్ స్వాగతం పలికారు. ఇరువురు నాయకుల మధ్య జరిగే ద్వైపాక్షిక చర్చలు అభివృద్ధి భాగస్వామ్యాన్ని, ప్రాంతీయ సహకారాన్ని ముందుకు తీసుకెళతాయని భావిస్తున్నారు. అంతకుముందు, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ - మారిషస్ ప్రధానమంత్రి రామ్‌గులాంను కలుసుకున్నారు. ఇరువురు బహుముఖ భాగస్వామ్యం గురించి చర్చించారు. మారిషస్ ప్రధానమంత్రి ఈ నెల 16 వరకు భారత పర్యటనలో ఉంటారు.

**NSD**

---------------------------

**PM-UTTARAKHAND-VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సాయంత్రం ఉత్తరాఖండ్‌లోని వరద ప్రభావిత ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలిస్తారు. అనంతరం మోదీ - అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించిన సన్నాహాలను పరిశీలించడానికి ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఈరోజు జాలీ గ్రాంట్ విమానాశ్రయాన్ని సందర్శించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.

**NSD**

---------------------------

**NEPAL-DEATH TOLL**

నేపాల్ లో జరిగిన ఘర్షణల్లో మరణించిన వారి సంఖ్య 30కి పెరిగిందని, వెయ్యి మందికి పైగా గాయపడ్డారని ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గాయపడ్డవారిలో 713 మంది చికిత్స తర్వాత డిశ్చార్జ్ కాగా, 55 మంది చికిత్స పొందుతున్నారని తెలిపింది. పరిస్థితిని సమీక్షించేందుకు అత్యవసర సేవలు అందుబాటులో ఉండాలని సూచించామని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

---------------------------

**FLIGHTS-NEPAL**

నేపాల్‌లో జరిగిన నిరసనల కారణంగా అక్కడ చిక్కుకుపోయిన భారతీయ ప్రయాణీకులకు సహాయం చేసేందుకు ఢిల్లీ నుండి ఖాట్మండుకు ప్రత్యేక విమానాలను నడుపుతున్నట్లు ఎయిర్ ఇండియా, ఇండిగో ప్రకటించాయి. విమానాల సమయాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని ఎయిర్ ఇండియా - ప్రయాణికులను కోరింది.

ఇదిలా ఉండగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్ మోహన్ నాయుడు మాట్లాడుతూ.. విమానయాన సంస్థలు తమ ఛార్జీలను ప్రయాణికులకు అందుబాటు ధరలో

ఉంచాలని సూచించామని చెప్పారు. ప్రభుత్వం ప్రయాణీకులకు అండగా ఉంటుందని సామాజిక మాద్యమ పోస్టులో తెలిపారు.

**NSD**

---------------------------

**CABINET BRIEFING**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ లోని బాగల్పూర్ – దుమ్కా-రామ్ పూర్ హట్ సింగిల్ రైల్వే లైన్ విభాగానికి చెందిన 177 కిలో మీటర్ల పొడవైన డబ్లింగ్ కు ఆమోదం తెలిపింది. ఈ పనులకు 3 వేల 169 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా. బీహార్ లో హైబ్రీడ్ యాన్యూటీ మోడ్ హామ్ లో నాలుగు లేన్ల గ్రీన్ ఫీల్డ్ యాక్సెస్ – కంట్రోల్డ్ మోకమా – ముంగేర్ బక్సర్ – భాగల్పూర్ హైస్పీడ్ కారిడార్ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. క్యాబినెట్ కమిటీ నిర్ణయాల గురించి కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ న్యూఢిల్లీలో విలేకరులకు వివరిస్తూ... పెరిగిన రైల్వే లైన్ల సామర్థ్యం. చలనశీలతను మెరుగుపరుస్తుందని భారతీయ రైల్వేలకు మెరుగైన సామర్థ్యం, సేవల విశ్వసనీయతను అందిస్తుందని అన్నారు.

బీహార్ లోని బక్సర్ – భాగల్పూర్ హైస్పీడ్ కారిడార్ లోని మోకమా – ముంగేర్ విభాగం ముఖ్యమైన ప్రాంతీయ నగరాల గుండా వెళుతుందని, మెరుగైన కనెక్టివిటిని అందిస్తుందని మంత్రి చెప్పారు. ఈ ప్రాజెక్ట్ దాదాపు 14.83 లక్షల పని దినాలు ప్రత్యక్ష, 18.46 లక్షల పని దినాల పరోక్ష ఉపాధి కలిగించడమే కాకుండా అదనపు ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని మంత్రి తెలిపారు.

**NSD**

---------------------------

**Piyush Goyal**

భారత్, అమెరికాల మధ్య ద్వైపాక్షిక, వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి కేంద్రం - అమెరికాతో చర్చలు జరుపుతుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ చెప్పారు. వాణిజ్య చర్చలు, ద్వైపాక్షిక సంబంధాలలో పెరుగుతున్న సరళతపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సానుకూల చర్చల తర్వాత ఆయన

వ్యాఖ్యలు చేశారు. న్యూఢిల్లీలో జరిగిన FICCI LEADS సదస్సులో మాట్లాడుతూ గోయల్... యూరోపియన్ యూనియన్, న్యూజిలాండ్‌తో కూడా వాణిజ్య చర్చలు జరుగుతున్నాయని తెలియజేశారు.

**NSD**

---------------------------

**PM-VINOBA BHAVE**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఆచార్య వినోబా భావే జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. భారతదేశ ఆధ్యాత్మిక, సామాజిక, రాజకీయ రంగానికి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. వినోభా భావే దేశంలో అత్యంత గౌరవనీయమైన ఆధ్యాత్మిక నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు, సామాజిక సంస్కర్త అని మోదీ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ఆయన జీవితం గాంధీజీ ఆదర్శాలను ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడానికి అంకితం చేశారని, వికసిత్ భారత్‌ను నిర్మించే ప్రయత్నంలో ఆయన ఆలోచనలు మనకు ఎంతో స్ఫూర్తినిస్తాయని మోదీ అన్నారు.

**NSD**

---------------------------

**PM-VIVEKANANDA**

1893లో చికాగోలో జరిగిన ప్రపంచ మతాల పార్లమెంటులో స్వామి వివేకానంద చేసిన చారిత్రాత్మక ప్రసంగాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు గుర్తు చేసుకున్నారు. స్వామి వివేకానంద చారిత్రాత్మక ప్రసంగం 132వ వార్షికోత్సవం సందర్భంగా సామరస్యం, సోదరభావాన్ని చాటి చెప్పే సందర్భం ఇది అని - సామాజిక మాధ్యమ పోస్టులో ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**IMD WEATHER**

ఒడిశాలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.  అండమాన్ నికోబార్ దీవులు, బీహార్, తూర్పు ఉత్తరప్రదేశ్,

ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్, జార్ఖండ్, కోస్తా ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం ఈశాన్య రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాల్లో కూడా రాబోయే 2-3 రోజుల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. ఈశాన్య రాష్ట్రాలు, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ఉత్తరాఖండ్ ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది.

**NSD**

---------------------------

**PM - QATAR**

దోహాలో జరిగిన దాడులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్-థానీతో ప్రధానమంత్రి ఫోన్ లో సంభాషించారు. చర్చలు, దౌత్యం ద్వారా సమస్యల పరిష్కారానికి ఉద్రిక్తతలు తగ్గించేందుకు భారత్ మద్దతు ఉంటుందన్నారు. దోహాలో శాంతి , సుస్థిరతకు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ మద్దతు ఇస్తుందని సామాజిక మాధ్యమ వేదికగా మోదీ పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**ASIA CUP**

ఆసియా కప్ క్రికెట్‌లో భాగంగా దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో నిన్న జరిగిన గ్రూప్ ఎ తొలి మ్యాచ్ లో భారత్ - యుఏఇపై 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 58 పరుగులను భారత్ కేవలం 4.3 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేధించింది. అంతకుముందు బౌలింగ్ ఎంచుకున్న భారత్, యుఎఇని కేవలం 13.1 ఓవర్లలో 57 పరుగులకే ఆలౌట్ చేసింది.

**NSD**

---------------------------

**MANOGYAN::RZ** **DP-I**
**11.09.2025**

**DAY PM-VARANASI VISIT**

Prime Minister Narendra Modi has arrived in Varanasi today to host Mauritian Prime Minister Navinchandra Ramgoolam for a bilateral meeting. PM Modi was welcomed by Uttar Pradesh Chief Minister Yogi Adityanath at the Varanasi airport. PM Ramgoolam arrived in the spiritual city yesterday and was received by UP Governor Anandiben Patel and accorded Guard of Honour.

The bilateral talks between the two leaders is expected to keep development partnership and regional cooperation at the forefront.

Earlier, Foreign Secretary Vikram Misri called on PM Ramgoolam. Both discussed multifaceted partnership and reaffirmed commitment in strengthening India-Mauritius Enhanced Strategic Partnership anchored in shared history, culture & people-to-people ties.

Mauritius PM is on a week long state visit to India from 9 to 16 September, 2025.

**<><><><>**

**ALOK RAI/ VARANASI/ MAIL/ 1142 HRS.**

**NEELAM DP-1 11.06.2025**

**PM-VINOBA BHAVE**

Prime Minister Narendra Modi today paid homage to Acharya Vinoba Bhave on the occasion of his birth anniversary, recalling his towering contributions to India's spiritual, social, and political landscape. In a social media post, he said that Mr Bhave was country's most revered spiritual leaders, freedom fighters and social reformers. His life was devoted to popularising Gandhian ideals and empowering the marginalised. Mr Modi added that his thoughts inspire us greatly in the pursuit of building a Viksit Bharat.

**<><>AMAN/0658**

**NEELAM DP-1 11.06.2025**

**PM-VIVEKANANDA**

Prime Minister Narendra Modi today shared Swami Vivekananda's historic address at the World Parliament of Religions at Chicago in 1893. On the occasion of the 132nd anniversary of Swami Vivekananda's historic address, In a social media post, Prime Minister said that it was a watershed

moment which emphasised harmony and universal brotherhood. He added that it was truly among the most celebrated and inspiring moments in history.

**<><>AMAN/0902**

Prime Minister Narendra Modi held a telephonic conversation with the Amir of Qatar, Sheikh Tamim Bin Hamad Al-Thani and expressed deep concern over the recent attacks in Doha. In a social media post, Prime Minister Modi said India condemns the violation of the sovereignty of Qatar. He said New Delhi supports resolution of issues through dialogue and diplomacy, and avoiding escalation. Mr Modi stated that India stands firmly in support of peace and stability in the region, and against terrorism in all its forms and manifestations.

**<><><>**

Union Commerce and Industry Minister Piyush Goyal has said that the government is actively engaging with the United States to finalize a bilateral trade agreement. His remarks came after U.S. President Donald Trump and Prime Minister Narendra Modi shared positive updates on trade talks and the growing ease in bilateral relations. Speaking at the FICCI LEADS Summit in New Delhi, Mr Goyal stated that the trade negotiations are underway with the European Union and New Zealand as well.

**<><><>**

In Asia Cup 2025, India beat UAE by 9 wickets in the group A match, held in Dubai. Today, the match will be played between Bangladesh and Hongkong in group B at the Sheikh Zayed Stadium in Abu Dhabi at 8 PM.

**NEELAM MP-I 11-09-2025**

**PM-UTTARAKHAND-VISIT**

Prime Minister Narendra Modi will conduct an aerial survey of the disaster-affected areas of Uttarakhand this evening. After the aerial survey, Mr. Modi will chair a high-level review meeting with officials.

Chief Minister Pushkar Singh Dhami visited Jolly Grant Airport today to inspect preparations for the Prime Minister's visit and gave necessary instructions to the officials. He said that during this difficult time of

disaster, the state government has been receiving support and guidance from the Prime Minister. He ensured that the Prime Minister's visit will further strengthen disaster relief efforts in Uttarakhand.

**<><><><>**

**CB/1908 HRS.**

**NEELAM MP-I**
**11.09.2025**
**IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast orange alert for heavy to very heavy rainfall at isolated places over Odisha today. Parts of Andaman and Nicobar Islands, Bihar, East Uttar Pradesh, Chhattisgarh, East Madhya Pradesh, Jharkhand, Coastal Andhra Pradesh, West Bengal, Sikkim and north-eastern states are also expected to receive light to moderate rainfall during the next 2-3 days. The IMD has also predicted thunderstorms accompanied by lightning in parts of north-eastern states, Chhattisgarh, Madhya Pradesh, Maharashtra , Uttarakhand and Andhra Pradesh for today. Strong surface wind is very likely to prevail today over Coastal Andhra Pradesh.

**<><>AMAN/ADITYA/0638 HRS**

**NEPAL-DEATH TOLL**

The Ministry of Health and Population of Nepal has confirmed that the death toll from the September 8 protests led by Gen-Z demonstrators has risen to 30. According to the ministry, over one thousand people were injured during the nationwide protests. Of them, 713 have been discharged after treatment, while 55 were referred to other facilities. A total of 253 patients remain under treatment. In all, 28 hospitals across the country are currently providing medical care to those injured. The Health Ministry said emergency services have been mobilised to handle the situation and hospitals have been instructed to remain on high alert. The protests, which began in Kathmandu on September 8, were driven by demands to lift the social media ban imposed by the KP Sharma Oli-led government and to ensure greater transparency.

**<><>DDNEWS/0724**

**NEELAM MP-1 11.09.2025**

**FLIGHTS-NEPAL**

Air India and Indigo have announced that it is operating special flights from Delhi to Kathmandu and back to help passengers who have been stranded due to the recent developments in Nepal. In a statement, Air India said that the scheduled operations have started and will also resume today. The airline has asked passengers to check the status of the flights on its website. It has also thanked the government and other agencies for the quick coordination to facilitate this in the interest of passengers.

Indigo said that they will resume four daily flights to and from Kathmandu today. In a statement, the airline said that two special relief flights will also be operating, dedicated to bringing passengers home safely. The statement added that to facilitate ease of travel, these relief flights will be offered at special fares.

Meanwhile, Union Minister of Civil Aviation Kinjarapu Ram Mohan Naidu has said that Airlines have been advised to keep their fares within reasonable levels. In a social media post, He added that the government remains committed to supporting our passengers while ensuring their safe travel during this time.

**AMAN/ADITYA/0652**